


'గోదావరి కథలు'

రచయిత

బి.వి.ఎస్. రామారావుగారి

సరికొత్త నవల

పావన గోదావరీ తీర జీవనసరళికి సజీవ దర్పణం

# 'మరో పుష్కరమ్'

# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

ఎటువంటి లాభాపేక్షా లేకుండా, కేవలం తెలుగు సాహిత్యం - ముఖ్యంగా కథాసాహిత్యం - పట్ల ఉన్న అభిమానం, అనురక్తితో **'రచన'**ను ప్రారంభించిన (డిసెంబరు, 1991) నాటి నుంచీ అవిశ్రాంతంగా పాఠకులకు అందిస్తూ రావడం జరుగుతోంది.

- గత 22 సంవత్సరాలలో మూడుసార్లు మాత్రం, తప్పనిసరి పరిస్థితులలో, పత్రిక ధరను స్వల్పంగా పెంచడం జరిగింది.
- ప్రతీసారీ, అవసరమైనా కూడా, పత్రిక ధర పెరుగుదలను రు. 5/-కి మించకుండా నియంత్రించడమైనది.
- చివరిసారిగా ఐదేళ్ల క్రితం (జనవరి, 2009) పత్రిక ధరను పెంచి రు. 25/- చేయడమైనది.
- గత దశాబ్ద కాలంలో అన్ని ధరలూ అనూహ్యంగా పెరిగే యన్న విషయం సర్వవిదితం.
- న్యూస్‌ప్రింట్ మొ॥ వాటి ధరలూ, ముద్రణా ఖర్చులూ, రవాణా ఖర్చులూ - ఒకటేమిటి పత్రిక నిర్వహణకు సంబంధించిన అన్నిరకాల వ్యయాలూ - కొండంతలుగా పెరిగిపోయేయి.
- చివరికి చందాదారులకు పత్రిక పంపే బ్రవున్ పేపర్ కవర్ ధర కూడా గణనీయంగా పెరిగిపోయింది.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, ఆధీకృత పోస్టేజిగా రు. 0-70 మాత్రమే చెల్లించాలి. అయితే అందుకు సరిపడా డినామినేషన్ స్టాంపులు పోస్టల్ డిపార్ట్ మెంట్ వారు విడుదల చేయని కారణంగా రు. 0-75 చెల్లిస్తూ రావడం జరుగుతోంది. ఈ వ్యయమే నెలకి భారీగా ఉంటోంది. దీనికితోడు పోస్టేజీ కాకుండా, సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారికి. దీని ఖరీదు మూడేళ్ల క్రితం రు. 0-15 నుంచి రు. 0-30కి పెరిగింది.
- ఒక్క ఊరట ఏమంటే పోస్టల్ రేట్లు మాత్రం పెరగలేదు ఇటీవలి కాలంలో! ఇకముందు పెరగవన్న ధీమా లేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది.

కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను రు. 5/- మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తున్నాము.

విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను, పోస్టల్ రేట్లు పెరగని కారణంగా, యధాతథంగా ఉంచుతున్నాము.

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

**24 సంచికలకు :: రు. 700 మాత్రమే!**
**(రు. 20 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!**
**(రు. 30 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!**
**(రు. 40 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!**
**(రు. 50 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!**
**(రు. 200 ఆదా!)**
**జీవిత చందా : రు. 7000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు : (మార్పులేదు)**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**
**12 సంచికలకు - US $ 66 (US $ 18** ఆదా!)
**60 సంచికలకు - US $ 330 (US $ 90** ఆదా!)
**జీవిత చందా - US $ 400**

**ఎయిర్ మెయిల్ ద్వారా**
**12 సంచికలకు - US $ 105 (US $ 18** ఆదా!)
**60 సంచికలకు - US $ 368 (US $ 90** ఆదా!)
**జీవిత చందా - US $ 450**

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు మాత్రం కొత్త రేట్లు వర్తిస్తాయి.
- సవరించిన రేట్లు **డిసెంబరు, 2013** సంచిక నుండి అమల్లోకి వచ్చాయి.
- పాత బకాయిదారులు తమ తమ బకాయిలను సవరించిన రేట్ల ప్రకారం చెల్లించాలి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందా దారులు / పాత బకాయిదారులు నవంబరు, 2013 సంచిక నుండి ప్రచురింపబడుతున్న చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికలలోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి పత్రిక నిరంతర ప్రచురణకు ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాము.

- సంపాదకుడు

సంపుటి : 13
సంచిక : 10
జనవరి : 2014

# రచన
ఇంటింటిపత్రిక

254

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం : శుచిరో అస్మాకా (కథాచిత్రం) :: చిత్రకారుడు : బాపు (2013)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం కథ ...
సుచిరో అస్మాకా
– డా॥ కె. వివేకానందమూర్తి 12
షార్ట్‌కట్ శివ
– ఎ.జి. కృష్ణమూర్తి 17
లచ్చుమ్మ జడ
– దీపిక ఉప్పులూరి 23
మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
పిలుపే బంగారమాయెనా!
– పోపూరి సురేష్ బాబు 30
కథాపీఠం కథ ...
కిమాయ
– ఎన్.అనూరాధ 58
కథాపీఠం కథ ...
ఆరాధన
– ఐ. రాజ్‌మోహన్ 68

## సీరియల్ రచనలు

చిలకా...ఎగిరిపో!
– వసుంధర 44
సరిగంగ స్నానాలు – భాగవతుల రామారావు 82
ఆకాశవాణిలో నా అనుభవాలు
– డి. వెంకట్రామయ్య 88
అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 92

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ – 254
నిర్వహణ : 'విరించి' 8
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 11
సాహితీ వైద్యం – వసుంధర 36
అమృతవర్షిణి – డా॥ కె.వి.రమణ 81

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

### వచ్చే సంచికలో....

**ముళ్లపూడి వెంకట రమణగారి తొలి ఆహ్లాదకర కథ!**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





మార్కెటింగ్
పచిపాల మార్కెటింగ్
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**చె**ట్లకే మాటలొస్తే తమ నీడన మరో చెట్టును పెంచ వద్దని ఎలుగెత్తి చాటుతాయి. అది స్వార్థం కాదు. తోటి చెట్ల పట్ల ఉన్న అవ్యాజానురాగం. అసలు చెట్లు స్వార్థ జీవులు కానే కాదు. తమ ఉనికితో స్వచ్ఛమైన పర్యావరణానికి నిర్విరామంగా కృషిచేస్తూ జీవకోటికి ఎనలేని సేవ చేస్తుంటాయి. కోటానుకోట్ల జీవాలకు ఆవాసాన్ని కల్పిస్తుంటాయి.

*'ఒక చెట్టును కొట్టే ముందు రెండు చెట్లను నాటాలి'* అనే నిబద్ధతకు మనిషి కట్టుబడి ఉంటే పర్యావరణం జీవుల మనుగడకు ప్రశ్నార్థకం కాదు!

ఉదాహరణకు హైదరాబాదు నగరాన్నే తీసుకుంటే నాలుగైదు దశాబ్దాల క్రితం నగరం పచ్చ.... పచ్చగా ఉండి చల్లని గాలులతోనూ, వాతావరణంతోనూ ఆహ్లాదకరంగా ఉండేది.

మరిప్పుడెలా ఉంటోందో అందరికీ స్వానుభవమే!

✪ ✪ ✪

**ఈ** సంచికలో అంతర్లీనంగా ఆలోచనలు రేకెత్తించే *'చంద్ర'* కార్టూన్లు మౌనముద్ర వహించి మరీ ప్రత్యేకంగా పలకరిస్తాయి మనల్ని!

✪ ✪ ✪

**ఈ** సంచికలో ప్రారంభమౌతున్న వసుంధరగారి – *'చిలకా... ఎగిరిపో!'*కు మిత్రచిత్రకారుడు *'చంద్ర'* రచించిన శీర్షికాచిత్రం ఆ నవల సూక్ష్మజీవాన్ని ఒడిసి పట్టుకుంది.

మంచితనానికి ప్రతీకగా నిలిచే పాత్రలతో, అడుగడుగునా ఉత్కంఠ భరితంగా సాగిపోయే ఈ నవల రచనాభిమానులను అలరించగలదని నమ్ముతున్నాము.

✪ ✪ ✪

**ఈ** సంచిక నుంచీ *'పజిలింగ్ పజిల్'* పూర్తిగా ప్రాచీన/ఆధునిక సాహిత్య ఆధారిత పరీమళాలతో ప్రారంభమౌతోంది. నిర్వాహకులు తమ ఉనికిని కొంత కాలం గోప్యంగా ఉంచమన్న కారణంగా వారి గురించిన ఆనుపానుల కోసం అడుగవద్దని



రచనాభిమానులను కోరుతున్నాము. వంట ఎవరు వండితే ఏమి... వంటకం రుచిగా ఉండాలిగాని! రుచిగానే కాదు – సంక్లిష్టంగానూ ఉంటుంది. మరి పజిల్ అభిమానులు తమ మేధస్సును మరింతగా మధించి మరీ ఈ 'పదబంధ పారిజాతా'ల పరీమళాల్ని ఆస్వాదించగలరని విశ్వసిస్తున్నాము.

శాయి

**254**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## ఉత్తరం రచన

డిసెంబరు 'రచన'లో ప్రచురింపబడ్డ నా కథ 'నలుపు – తెలుపు'లో ఒక వాస్తవిక సంఘటన తేదీలో పొరబాటు జరిగింది. బాబ్రీ మసీదు కూల్చివేత డిసెంబరు 6, 1992న జరిగింది. ఈ తేదీని జనవరి 6, 1992గా పేర్కొనటం జరిగింది. పొరపాటుకి చింతిస్తున్నాను.

– ఎ.జి.కృష్ణమూర్తి (హైదరాబాదు)




### నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!

ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథలు; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. డిసెంబరు, 2013 'రచన'లో ప్రచురింపబడిన – **'కన్నీటికి దూరంగా... దుఃఖానికి దగ్గరగా...' : వి.ఎస్.ఎస్. హేమ : 'ఆడ దరి' : కె,వి, రమణరావు** - కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!

బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.

– సంపాదకుడు

# పజిలింగ్ పజిల్ అభిమానులతో....

## ఒక్క క్షణం :

కొత్త సంవత్సరం వచ్చేసింది. ఇన్నేళ్ళుగా మిమ్మల్ని పలకరిస్తూ, పజిల్ చేస్తూ వచ్చిన పాత శీర్షిక 'పజిలింగ్ పజిల్'కి కొత్త రంగులు పూస్తానంటూ, నవ పారిజాతాల పరిమళం తెస్తానంటూ 'విరించి' అనే ఆయన మన ముందుకు విచ్చేశారు. ముందుగా 'పజిలింగ్ పజిల్'కి ఉపశీర్షిక మాదిరిగా 'పదబంధ పారిజాతం' అంటూ తెలుగులో కొత్త పేరొకటి తగిలించారు. మంచిదే... కొత్తదనానికి 'రచన' ఎప్పుడూ సుముఖమే! అసలీ 'విరించి' గురించి మీకు వివరించి... వద్దులెండి...

ఆయనే ఏదో అంటు న్నాడు...

వినండి!

– సంపాదకుడు




(అనే) **పదబంధ పారిజాతం – 1**

## నిర్వాహకుడి నివేదన :

మరేం లేదు మేష్టారూ...

ఈ మాటల ఆటలో మీతో కాస్సేపు సయ్యాటలాడాలనీ, మిమ్మల్ని ఆడించి నేనూ, నన్ను ఓడించి మీరూ సంబరపడాలనీ, అందుకోసం ప్రతినెలా మీ ప్రతిభకి పరీక్ష పెట్టే పదాల, పదబంధాల చిక్కుముడులు ఈ శీర్షిక నిండా నింపాలనీ, ఆ మాటలన్నీ కాకపోయినా, వాటిలో కొన్నయినా మన్నికయిన సాహిత్య రచనల నించి ఎన్నుకోవాలనీ నా సంకల్పం.

సంకల్పమూ సంరంభమూ నావి; ప్రతిభ, ప్రయత్నం, ఫలితమూ మీవి...

మరి ప్రారంభిద్దామా?

– 'విరించి'

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

శ్రీధర్

రేఖాచిత్రం



# అవ్యక్తం

**అ**వ్యక్త భావనల నదీతీరాన కూర్చొని
అవతలి గట్టున ఉన్న నీ కోసం
కవితల్ని కాగితం పడవలు చేసి  పంపిస్తుంటే...
అవి తిరిగి నాదరికే చేరుతున్నాయి!
ఇందుక్కారణం...
నీ ప్రతిస్పందనా శీతల పవనమా...?
లేక
నడి దారిలో ఎదురైన ప్రచండ ప్రభంజనమా...??

*(ఏప్రిల్ 1989)*

# సుచిగా అస్నాగా

కథాపీఠం

*సక్రమంగా డ్యూటీ చేసి*
*బాధ కలిగించడం*
*యముడి ప్రత్యేకత!*
*– వసుంధర*

**ఇం**గ్లాండ్ లండన్లో నేనున్నాను.

ఇండియా యెండల్లో మా మావగారున్నారు.

అమ్మా, నాన్న అస్తమించాక అంత ప్రేమా యిస్తున్నది ఆయనే!

నేను లండన్ చేరి ముప్ఫై యేళ్లు దాటింది.

అప్పుడు యిండియాలో డాక్టర్లు కిటకిటలాడిపోతున్నారు.

కొత్త డాక్టరుగా బ్రతకటం కష్టమయ్యింది.

అన్నం పెట్టని అమ్మను వదిలేయాల్సిందే అని ఆత్రేయ గారు ఆదేశించారు.

ఎకాయెకీ బొంబాయి ఎయిర్‌పోర్టుకి వెళ్లి ఓ పైలట్‌ని పిలిచి, "ఏవోయ్ పైలట్టూ! లండన్‌కి బండి కడతావా?" అనడిగాను.

"తవరెక్కితే కట్టకపోటవేంటి బాబూ! రాండి" అన్నాడు.

"ఏం పుచ్చుకుంటావ్?" అనడిగాను.

"ఆల్‌రెడీ పుచ్చేసుకున్నానండి మూడు పెగ్గులు. వెయిటింగేం లేదండి. రాండి" అని నన్ను విమానంలో యెక్కించి కూచోబెట్టేశాడు.

పైకి ఎగిరాక ఎయిర్‌హోస్టెస్‌ని దగ్గరకు పిలిచి, "ఏవే అమ్మడూ! లండన్లో డాక్టర్లకి బిజినెస్ ఏ మాత్రం కిట్టుబాటవుతుందేంటి?" అనడిగాను.

"మాది పెద్దాపురవండి. అక్కడ బిజినెస్సు, సెకండ్‌షో సినిమా తర్వాత ముమ్మరంగా వుండేదండి. ఆ మద్దెన పెద్ద మంతిరిగారు మా వూరొచ్చెల్లి నాకీ ఉద్యోగం యేయించారండి. మరి లండన్లో సెకండ్‌షోలుంటాయో వుండవో తెల్దండి" అంది.

"పిచ్చి మొకమా! నీ బిజినెస్ కాదే నేనడిగింది. అక్కడ డాక్టర్లకి ఏదన్నా గిరాకీ ఉందా? అనడుగుతున్నా" అన్నా.

"యేవోనండి. మేమెప్పుడూ క్లీనండి. డాకటర్లకాడ కెల్లవండి – అంచాత తెల్దండి. లండనండి. ల్యాండింగండి. బెల్టెట్టుకోండి" అని చెప్పింది.

హీత్రో ఎయిర్‌పోర్టులో దిగాను.

అంతా చల్లచల్లగా వుంది.

అందరూ తెల్లతెల్లగా వున్నారు.

అప్పట్నుంచీ లండన్లోనే ఉండిపోయాను.

✪ ✪ ✪

మా మావగారి పేరు సత్యనారాయణగారు.

అంతా ఆయన్ని సత్యంగారని పిలుస్తారు. తూర్పు గోదావరి కొత్తపేట కాలేజ్‌లో యింగ్లీష్ హెడ్‌గా, ప్రిన్సిపాల్‌గా పనిచేసి రిటైరయ్యారు. క్రమశిక్షణకు ఆయన మారుపేరని ఆయన స్టూడెంట్సంతా చెప్పుకుంటారు. ఉపకారం తప్ప అపకారం తెలియని వున్నతుడైన వ్యక్తి. దైవారాధన ఆయన అలవాటు. శుచి, శుభ్రం ఆయన సహజగుణాలు. అందరికీ అడుగు దూరంలో వుండి మాట్లాడుతారు. కరచాలనం చేస్తే కాళ్లూ, చేతులూ కడుక్కుంటారు. బజారుకెళ్లి వస్తే దుమ్ము కమ్మిందని యింటికి రాగానే స్నానం చేస్తారు. తన హృదయంలాగే తన దేహాన్ని కూడా నిత్యం శుభ్రంగా వుంచుకుంటారు. తెల్లటి పంచెతో, తెల్లటి చొక్కాతో పగలు కూడా వెన్నెల కిరణంలా మెరిసిపోతూ వుంటారు.

మా అత్తగారు సావిత్రిగారు.

మహాసాధ్వి! ఆవిడ మెళ్ళో ఎప్పుడూ కెంపుల హారం



వుంటుంది. రోజూ ఉదయం భర్త పాదాలకు నమస్కరిస్తుంది. ఉదయపు టెండ ఆవిడ మెళ్లో కెంపుల మీద పడి ఆయన పాదాల మీదకు జారి మెరిసేది. అంచేత మా మావగారి పాదాలెప్పుడూ ఎర్రగా ధగధగలాడుతూ ఉంటాయని చెప్పుకుంటారు.

అసలు కథ చెప్పకుండా అత్తామావల్ని పొగుడుకుంటున్నానుకోవద్దు. అప్పుడప్పుడు నిజాలు పొగడ్తల్లానే ఉంటాయి. సత్యంగారి ఎర్రటి పాదాలు చూసిన వారంతా వొప్పుకుంటారు – వొక్కోసారి రూమర్స్ కూడా ఋషి వేదాలంత నిజం అని.

సత్యం దంపతులకు యిద్దరాడపిల్లలు. తర్వాత యిద్దరు మగపిల్లలు.

నేను పెద్దల్లుణ్ణి. చిన్నల్లుడు రాజమండ్రిలో ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ యింజినీర్. తర్వాత పెద్ద కొడుకు వైజాగ్‌లో లెక్చరర్. ఆఖర్న చిన్న కొడుకు శుచిరో.

శుచిరోకి ఓ ఫ్లాష్‌బ్యాక్ వుంది.

రిటైరైన సత్యంగారికి దైవభక్తి యెక్కువని యిందాకే చెప్పాను. ఆయనకు దేశంలో పవిత్ర స్థలాలు చూడడం బాగా యిష్టం.

ఆడపిల్లలిద్దరూ పెళ్లిళ్లయి కాపురాలకు వెళ్లిపోయారు. పెద్ద కొడుకు వైజాగ్‌లోనే వుంటాడు. లంకంత యింట్లో భార్య సావిత్రిగారితో భర్త సత్యంగారు భక్తి సత్యాలు చదువుకుంటూ ప్రతి యేటా అప్పుడప్పుడూ పుణ్యక్షేత్రాలు చూస్తారు.

ఒకసారి ఆయన భార్యతో గయ వెళ్లారు. గయను గయాసురుడు పాలించే వాడట. గయాసురుణ్ని శ్రీమహావిష్ణువు మర్గయాసురుణ్ణి చేసి అక్కడ వెలిశాడుట.

గయ దగ్గర్లో బుద్ధ గయ ఉంది. బోధ్‌గయగా ప్రసిద్ధి. అశోక్ సామ్రాట్ మహాబోధి ఆలయం కట్టించిన చోటు. ఆలయం సరసన బోధి వృక్షం వుంది. ఆ వృక్షం కిందే గౌతముడు జ్ఞానోదయం పొంది బుద్ధుడయ్యాడు.

ఇప్పుడా బోధి వృక్షం నీడలో సత్యం దంపతులకు మరో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

డాక్టర్. కె. వివేకానందమూర్తి




## కొత్త సీరియల్ ప్రారంభం!

విశాఖపట్నంలో రామకృష్ణా మిషన్ బీచ్.

సముద్రపుటలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఓ పున్నమి రాత్రి. సమయం ఏడున్నర.

అలలకి కాస్త దూరంగా పచ్చని ఇసుకమీద అతడు, ఆమె.

అతడు అందంగా, సినిమా హీరోలా ఉన్నాడు.

ఆమె అతడికి తగిన జంటలా ఉంది.

బీచిలో అలాంటి జంటలు చాలానే ఉన్నాయి. వారిలో కొందరు ఈ జంటను చూస్తున్నారు – అసూయగా!

అతడు, ఆమె – చుట్టుపక్కల ప్రపంచంతో సంబంధం లేనట్లు తమ లోకంలో తామున్నారు.

"నందినీ! నీ పరిచయమయ్యేదాకా ఈ ప్రపంచం శూన్య మనిపించేది నాకు. నీ పరిచయమయ్యేక నా ప్రపంచం నువ్వేననిపిస్తోంది. కానీ...." ఆగాడతడు ప్రశ్నార్థకంగా చూస్తూ.

"ఊఁ కానీ...?" అందామె అతడి ప్రశ్నార్థకాన్ని దొరక బుచ్చుకుని.

వారి సంభాషణ వినాలనేమో – ఉన్నట్లుండి ఓ అల వేగంగా వారి పాదాలదాకా వచ్చింది.

"నాతో పరిచయానికిముందు నీకూ ఓ ప్రపంచముండే ఉంటుంది. ఇప్పుడు నువ్వే నా ప్రపంచమైతే అప్పటి నీ ప్రపంచమేమౌతుంది?" అన్నాడతడు.

వచ్చిన అల తప్పనిసరై వెనక్కి వెళ్లింది నెమ్మదిగా, వినలేకపోతున్నానని నిరుత్సాహంగా. వెళ్లి ఏం చెప్పిందో – వెంటనే వచ్చింది మరో అల!

"నాకు అమ్మా నాన్నా ఉన్నారు. ప్రపంచమంటే తెలియ దంటారు వాళ్లు నాకు. ఫ్రెండ్సూ రెలెటివ్సూ ఉన్నారు. వాళ్లూ నాకు ప్రపంచమంటే తెలియదంటారు. ఇప్పుడు నాకు నువ్వున్నావు. దాంతో ప్రపంచమంటే తెలిసింది. ప్రపంచమంటే నువ్వే! కానీ..." ఆగింది నందిని.

"ఊఁ కానీ?" అన్నాడతడు కుతూహలంగా.

అలలు వరుసగా ఒకదాని వెనుక ఒకటి వస్తున్నాయి, పోతున్నాయి.

"నువ్వే నా ప్రపంచానివని తెలిసింది. కానీ నువ్వెవరో ఇంకా తెలియలేదు" నవ్విందామె.

"తెలియడం అవసరమా?" – అతడూ నవ్వాడు.

నందిని ఏదో అనబోయింది. అంతలో – "గరమ్ గరమ్ మూంఫలీ" అంటూ వచ్చాడో పదహారేళ్ల కుర్రాడు – మెడలో బైనాక్యులర్స్‌తో, చేతిలో రెండు పొట్లాలతో.

"అరే – వైజాగ్‌లో హిందీ?" అదోలా చూసాడతడు.

"అరే – మిమ్మల్ని చూసి ఇది ముంబై జుహూ అనుకున్నా సార్! అచ్చం బాలీవుడ్ హీరోలా ఉన్నారు..." – అదే స్వరంలో అన్నాడా కుర్రాడు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




పిల్లలనే కాదు పెద్దలనూ అలరించే ఈ కథాసంపుటులు వెలువడ్డాయి!

